జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 19 జూలై 2025 పేజీలు : 10

## మహిళలు వ్యాపారస్తులుగా మారాలి



- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ బంక్స్ ఏర్పాటు
- మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది
- బ్యాంకు లింకేజి ద్వారా 32.06 కోట్లు,12.99 కోట్ల వడ్డీ రాయితీ చెక్కు అందజేత
- ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి,
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## మౌలిక సమస్యల పరిష్కారానికి
# చొరవ తీసుకోవాలి



పట్టణంలోని మౌలిక సమస్యలపై భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి శుక్రవారం సిపిఎం పార్టీ తరపున వినతిపత్రం అందించినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు మంత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళుతున్నందుకు అభినందనలు తెలిపామన్నారు.

7


## ఈనెల 27న శ్రావణమాసం
# తొలి బోనాల జాతర



- సంస్కృతి సంప్రదాయాలను వెలికి తీయడమే మట్టితో చేసిన కుండలో బోనం సమర్పించడం
- ఈనెల 27న జరిగే బోనాల జాతర కార్యక్రమానికి కుమ్మర్లు అందరు కలిసికట్టుగా పాల్గొనాలి
- తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం
- బోనాల జాతర కన్వీనర్ గా ఏడుకొండల సత్యవతి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లుగా గంగాధర వెంకటేశ్వర్లు, రాధారపు బిక్షపతి ఎన్నిక

7

## నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్‌లో
## రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై సమీక్ష





3

- హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలి
- పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండొద్దు
- ప్రాజెక్టుల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, ఇందుకొక క్యాలెండర్ ను రూపొందించాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క
- జెన్కో గెస్ట్ హౌస్ లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి



# విద్యారంగ సమస్యల పరిష్కారానికై జూలై 23న విద్యాసంస్థల బంద్

**పోలేబోయిన కిరణ్.... పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**తుంగతుర్తి, జూలై 18, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 23న ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని, పిడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలే పోయిన కిరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని విద్యాసంస్థల బందుకు సహకరించాలని కోరారు. విద్యారంగ పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో పెనం లోంచి పోయిల పడ్డ చందంగా మారిందని ఎద్దేవా చేశారు. అనేక త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్య భారంగా మారిందని పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వ బడులలో సౌకర్యాల లేమి, మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో అందించాలని, బట్టలు, చెప్పులు, ప్లేట్లు, గ్లాసులు, నోట్ బుక్స్ వెంటనే అందించాలని, డిమాండ్ చేశారు శిథిలావస్థకు చేరిన బిల్డింగులను తొలగించి నూతన భవనాలను నిర్మించాలని, అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని, అధ్యాపక, ఉపాధ్యాయ, నాన్




టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, అనుమతి లేని ప్రైవేట్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల రూపాయల రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. 23న రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు చేపట్టిన పాఠశాలలు ఇంటర్ కళాశాల బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశం లో పి. డి. ఎస్. యు మండలం అధ్యక్షకార్యదర్శి లు భార్గవ్ రహీం,పార్థు,అజీముద్దీన్, జీవన్,లక్ష్మణ్,యాసిన్, పండు, శంకర్,నవదీప్, కౌశిక్, భరత్, తేజ,విక్రమ్, నదీర్,రియాన్ తదితరులు పాల్గొన్నారు

# కోదాడ మహాలక్ష్మి సేవా కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమం



**కోదాడ టౌన్,జూలై 18( ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. రామిశెట్టి కృష్ణవేణి ఆధ్వర్యంలో మహిళా భక్తులు సీతాలమ్మ తల్లి ,బొడ్రాయి తల్లి ,కట్ట మైసమ్మ తల్లికి సారె సమర్పించారు. అనంతరం కోలాట నృత్యాలతో రంగా థియేటర్ చౌరస్తా నుండి బయలుదేరి కోదండ రామాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వీట్స్, పండ్లు, గాజులు, చలివిడి, కొబ్బరి చెక్కలు, ఒక్కలు తమలపాకులు, జాకెట్ ముక్కలు,అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. రామిశెట్టి కృష్ణవేణి మాట్లాడుతూ, కోదాడ పట్టణం ,పరిసర ప్రాంత ప్రజలు సుఖశాంతులతో, ఆరోగ్య, అష్ట, ఐశ్వర్యాలతో పాడి పంటలు అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటు, ఈ పూజలు నిర్వహించామని తెలియజేశారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నూనె సులోచన, నాగు బండి జ్యోతి, స్వాతి, మల్లేశ్వరి, దేవి ,గురులక్ష్మి, మాధవి, లలిత, ఇందిరా, మారపనేని మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన జగదీశ్వర్ రెడ్డి

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**సంస్థాన్ నారాయణపురం,**

**జూలై 18, (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి ప్రధాన నడిపిన జననేత మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అని సంస్థాన్ నారాయణపురం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నర్రి నరసింహ అన్నారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిలివేరు లారీ బిక్షం, తెలంగాణ విద్యాసాగర్, విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నల్పరాజు రమేష్, ఆదెపు సురేష్, మాజీ సర్పంచులు మైలా యాదవ రెడ్డి, కట్టెల బిక్షపతి, పాండురంగ నాయక్, ఏర్పుల అంజమ్మ, దోనూరు శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఈసం యాదయ్య, గడ్డం పెంటయ్య, నాయకులు జెక్కిడి యాదిరెడ్డి, రాసాల వెంకటేష్, ఏడ్ల సత్తయ్య,



గంగాదేవి సత్తయ్య, బోడ రాజు, చెరుకుపల్లి బీరయ్య, జింకల కిరణ్, సోమనబోయిన చంద్రశేఖర్ యాదవ్, ఎదుటి తిరుమలేష్, పగిళ్ల శ్రీకాంత్, పచ్చిపాల పాపయ్య, ఎర్ర శ్రీశైలం, సిరిపొంగి గాలయ్య, రావుల ఎల్లయ్య, రాజు నాయక్, బొకారం వెంకటేష్, దుర్గం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఆఫీస్ లో ఘనంగా జగదీష్ రెడ్డి బర్త్ డే వేడుకలు

**మిర్యాలగూడ, జూలై18, (ప్రజాజ్యోతి):** పట్టణంలోని బీఆరెస పార్టీ కార్యాలయం లో శుక్రవారం



మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి ల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు.భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జగదీష్ రెడ్డి పాత్ర కీలకమైనదన్నారు. మంత్రిగా ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్, యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టి బాబు నాయక్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, చౌగాని బిక్షం గౌడ్, పూనాతి లక్ష్మి, పెంద్యాల పద్మ, కోదాటి రమ, ధీరావత్ రవి, కంపసాటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంలో భాగంగా ఇంకుడు గుంతలు నిర్మించాలి

**– తహసిల్దార్ జవహార్ లాల్**

**దామరచర్ల, జూలై 18,(ప్రజాజ్యోతి):**వర్షపు నీరు నిల్వ ఉండకుండా భూమి లో ఇంకిపోయేలా చర్యలు తీసుకోవాలని తాహాసిల్దార్ బానోతు జవహర్ లాల్ ఆదేశించారు.శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ గిరిజన గురుకుల జూనియర్ కళాశాల లను సందర్శించారు. వంట గదుల నుండి వృధాగా పోయే నీరు నిల్వ ఉండి దుర్వాసనలు వస్తున్న ప్రదేశాలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన ఇంకుడు గుంతలు నిర్మించాలని ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారిని ఆదేశించారు. వర్షాకాలంలో నీరు పాఠశాల ఆవరణలో నిల్వ ఉండడం వలన ఈగలు, దోమలు వ్యాప్తి చెంది విద్యార్థినులు అనారోగ్య భారీన పడే ప్రమాదం ఉందని త్వరగా ఇంకుడు గుంతలు నిర్మించి పరిసరా లన్నీ పరిశుభ్రంగా ఉంచుటకు నిరంతరం శానిటేషన్ చేయాలని కోరా రు. అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను



అందిస్తున్నారా అంటూ వంటగదిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల తయారీ వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నా రు. వారి వెంట మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి నాగేశ్వరరావు, గ్రామ కార్యదర్శివాసుదేవరెడ్డి,ఈసీ శంకర్, ప్రిన్సిపాల్ అరుణ,కవిత తదితరులు ఉన్నారు.

# హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంట్ చేసిన ఉప ముఖ్యమంత్రి

రాష్ట్రంలో అన్ని పవర్ ప్రాజెక్టులలో యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలి

సాగర్ విద్యుత్ కేంద్రంలో సిబ్బందికి దిశ నిర్దేశం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**నాగార్జునసాగర్ జులై 18 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ ను ఆయన సందర్శించారు,ఈ సందర్భంగా,ముందుగా అధికారులు అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు.ఆయా పవర్ ప్రాజెక్టుల వారిగా ప్రస్తుత పరిస్థితిని వివరించారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ లలోని అన్ని యూనిట్లు వినియోగంలో,తీసుకురావాలన్నారు.నిర్దేశించిన సమయం ప్రకారం వాటిని పూర్తి చేయాలన్నారు,పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలి,అన్ని ప్రాజెక్టుల పనులపురోగతిని,ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ప్రణాళిక తయారు చేయాలన్నారు,ఇందుకొక క్యాలెండర్ ను రూపొందించాలి ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో దాని ప్రకారం ప్రతి వారం సమీక్షలు ముందు నుండే నిర్వహించాలి, ప్రతి సంవత్సరం పవర్ కు డిమాండ్ పెరుగుతుంది,సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల పవర్ డిమాండ్ పెరిగిందని, పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతపై సిబ్బందికి అప్డేట్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని, ఇందుకు పీరియాడికల్ సమీక్షలు నిర్వహించాలని, రాష్ట్రంలో ఉన్న జెన్కో సిబ్బంది సీఎండి మొదలుకొని కిందిస్థాయి వరకు కొత్త టెక్నాలజీ పై మూడు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.భవిష్యత్తులో రెన్యూవబుల్ ఎనర్జీ పై దృష్టి సారించాలి ప్రపంచవ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీకి వెళ్తున్న దృష్ట్యా దీనిపై దృష్టి సారించాలన్నారు.గడచిన సంవత్సరం కాలంలో జెన్కో సిబ్బంది ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్ డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ ను అందించగలిగాము,ఇందుకుగాను శాఖలోని అధికారులు,సిబ్బందిని అభినందించారు.విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతిదీ విద్యుత్ పైన ఆధారపడి ఉన్నదని,రాష్ట్ర స్థూల ఉత్పత్తి విద్యుత్ పైన ఆధారపడిందని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ ఆయా ప్రాజెక్టులపై వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,స్థానిక నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ,శంకర్ నాయక్,అదనపు కలెక్టర్లు జే.శ్రీనివాస్,నారాయణ అమిత్,హైడల్ డైరెక్టర్ పి.బాలరాజు,సిఇ నారాయణ, ఎస్ఈ లు వెంకటరమణ,ఓ అండ్ ఎం డి ఎస్ ఈ రఘురాం,సివిల్ ఎస్ ఈ డి.రామకృష్ణారెడ్డి,సిఈ మంగేష్ కుమార్,ఈ ఉపేందర్,నల్గొండ జిల్లా ఎస్ శరత్ చంద్ర పవర్,మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు,నాగార్జునసాగర్ సీఐ శ్రీను నాయక్, జెన్కో ఆర్ ఐ ప్రతాప్ నాయుడు,సాగర్ డ్యామ్ ఆర్ఐ శ్రీనివాసరావు,విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య,తదితరులు ఉన్నారు.

# ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలి




తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి. బెల్లంకొండ సత్యనారాయణ..

**నడిగూడెం, జులై 18 ,ప్రజా జ్యోతి :** సాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. శుక్రవారం బెల్లంకొండ సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతు వచ్చిందని పైన ప్రాజెక్టులు నిండి కలకలలాడుతున్నాయని ,ఇప్పటికే నియోజకవర్గంలో సాగర్ ఆయకట్టు కింద వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేసేందుకు బావులు,బోర్లు ఆధారం వున్న రైతులు నార్లు పోసుకున్నారని,ఎండలు తీవ్రంగా ఉండడంతో ఎండిపోయే ప్రమాదం ఉందని దానికి తోడు భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం దాపురించిందన్నారు.నార్లు పెరిగిపోతున్నాయని నాట్లు వేస్తే నీరందక పొలం ఎండిపోయే ప్రమాదం ఉందని,ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టామని రైతులు ఆందోళనలో ఉన్నారు అని సత్యనారాయణ అన్నారు. ప్రాజెక్టులోనేటికి నీరు 559 అడుగులకు చేరిందన,వెంటనే నీరు విడుదల చేసేందుకు సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చొరవ తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మెట్ట ప్రాంతంలో పత్తి, మిరప, పెసర, కంది పంటలు ఎండిపోతున్నాయని వరి పొలాలకి సరిపోయే యూరియా" దొరకని పరిస్థితి ఏర్పడిందని ఇబ్బందుల్లో ఉన్న రైతుల ని సాగర్ నీరు వదిలి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే లతీఫ్ బాబు, రైతు నాయకులు కోరుట్ల ప్రసాద్, శ్రీరాముల వెంకన్న, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**తుంగతుర్తి, జులై 18,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండల



కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల లో వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి పిహెచ్ సి రావులపల్లి వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ.. వర్షాకాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం తో మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని తెలిపారు. ముఖ్యంగా ఈ కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే నమస్కారం ఉందన్నారు.వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి కే రవికుమార్, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, నర్సింహ చారి, యాదగిరి, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ, మంజుల ,ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డకు పెద్ద జబ్బు...ఆదుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి..



మర్రిగూడ,జులై,18(ప్రజా జ్యోతి):మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన చామకూరి తిరుపతయ్య రెండు సంవత్సరాల క్రితం కుటుంబంలో గొడవపడి ఆవేశంతో పాయిజన్ తీసుకున్నాడు. ఆసుపత్రులో చేర్పించి లక్షల రూపాయలు అప్పులు చేసి చికిత్స అందించడంతో బ్రతికాడు. అప్పటినుంచి కదలలేదు, మెదలలేదు. ఎవరిని గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాడు. జీవచ్ఛవంగా ఇంట్లో ఉన్న కొడుకుని చూసి అతని తల్లిదండ్రులతోపాటు భార్య నర్మదా ప్రత్యక్ష నరకం చవిచూశారు. వైద్యం చేయించింది. నర్మదా గుళ్లు గోపురాలకు మొక్కిన ప్రయోజనం లేదు. గత నెల 27న అదే గ్రామానికి రాజగోపాల్ రెడ్డి స్థానిక నాయకుల సమాచారంతో చామకూర తిరుపతి కదలలేదు మెదలలేదు. అతడికి కార్పొరేట్ వైద్యం ఇప్పించి మీ కన్నీళ్లు తుడుస్తానని నర్మదకు హామీ ఇచ్చాడు. ఇచ్చిన మాట ప్రకారం రాజన్న కాంగ్రెస్ నాయకులు రాందాస్ శ్రీనివాస్, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్ సహాయంతో హైదరాబాద్లోని యశోద ఆసుపత్రికి తరలించాడు. అతడికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి రాజగోపాల్ రెడ్డి సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులకు నేనున్నా బాధపడకండి అంటూ కొండంత ధైర్యాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కల్పించారు.

# సార్వత్రిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి

**మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్**

త్రిపురారం జులై 18 (ప్రజా జ్యోతి): 15 ఏళ్లు నిండి మధ్యలో బడి మానివేసిన బాలబాలికల నుండి ఎవరైనా సార్వత్రిక పాఠశాలలో చేరి సార్వత్రిక విద్యను సభ్యులుగా చేసుకోవాలని మండల విద్యాధికారి రమావత్ రవినాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ ను ఓపెన్ స్కూల్ సొసైటీ అందిస్తున్న అవకాశాన్ని ఉపయోగించుకొని ఇంటి వద్దనే ఉండి పరీక్షలు రాసుకొని రెగ్యులర్ ఇంటర్, వృత్తివిద్య, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశం పొందవచ్చున్నారు. ఓపెన్ స్కూల్లో చేరే విద్యార్థులు ఈనెల 31 వరకు నిర్ణీత రుసుము చెల్లించి ప్రవేశం తీసుకోవాల్సిందిగా కోరారు. అదేవిధంగా త్రిపురారం, చెన్నాయి



పాలెం పాఠశాలల్లో కూడా ఈ అవకాశం ఉన్నందున అర్హులైన అభ్యర్థులు వినియోగించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సమన్వయకర్త కే. మధుసూదన్, ఉపాధ్యాయులు ఆషారాణి, లక్ష్మయ్య, మల్లారెడ్డి, రామారావు, దయాకర్ మోతిలాల్, జ్యోతి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, జూలై 18 ( ప్రజా జ్యోతి ) :** ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చౌటుప్పల్ పట్టణంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. బిఆర్ఎస్ శ్రేణులు కేక్ ను ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాక్షించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, రైతు బంధు మాజీ మండల అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, మాజీ జిల్లా కమిటీ సభ్యుడు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, నాయకులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తాడూరి పరమేష్, కానుగు బాలరాజు, ఎమ్మెస్ గౌడ్,



మెట్టు మహేశ్వర్ రెడ్డి, కొయ్యడ శేఖర్ గౌడ్, అతార్ పాష, ముషీర్, ఆరుట్ల లింగస్వామి, బొంగు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నాగారం జూలై 18 ప్రజా జ్యోతి.** మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో లో శుక్రవారం నాగారం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. నాగారం లోనీ ఆయన నివాసం లో 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు గుండగాని అంబయ్య యారాల రాంరెడ్డి మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న నాయకులు దోమల బాలమల్లు చిప్పలపల్లి చిరంజీవి ప్రతినిధులు చిప్పలపల్లి సోమయ్య పేరాల యాదగిరి సుధాకర్ ఈరేటి అంజి వడ్డే పరుశరామ్ తీగుళ్ల ప్రశాంత్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్క సైదులు



దేవరకొండ మురళి కన్నెబోయిన మల్లేష్ బండగొర్ల యల్లయ్య కన్నెబోయిన భద్రయ్య యాదగిరి నాగార్జున కన్నెబోయిన కుమార్ కన్నెబోయిన మహేష్ కన్నెబోయిన బాలమ్మ చిప్పలపెల్లి మల్లేష్ బెల్లి నరేష్ ఆవుల బాను శ్రీను గణేష్ పాశం శ్రీనివాసరెడ్డి చిప్పలపల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం చేసిన స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం,**

**జూలై 18, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఇటీవల మరణించిన ఇష్టం పార్వతమ్మ కుటుంబానికి స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఐదువేల ఆర్థిక సహాయం చేశారు. శుక్రవారం మృతురాలి ఇంటికి వెళ్లి ఆమె కుమారునికి సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు బిక్షపతి, నాయకులు రాసాల వెంకటేష్, జక్కిడి యాదిరెడ్డి, ఉప్పల ఆంజనేయులు, ఎడ్ల సత్తయ్య, బొడ్డుపల్లి బిక్షపతి, గుజ్జుల బాలయ్య, గుజ్జుల మునయ్య, ఇష్టం



శ్రీరాములు, భూపని సంజీవులు, కిష్టం దశరథ, ఇష్టం దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన గీతారెడ్డి



**తుర్కపల్లి మండలం, జులై 18 (ప్రజా జ్యోతి )** తుర్కపల్లి మండల ఎంపీడీవో గా లెంకల గీతారెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడు చింతలపల్లి మండలం నుండి తుర్కపల్లి మండలంకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు

## పాలకవీడు లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పాలక వీడు, జులై 18(ప్రజా జ్యోతి):** ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత సూర్యాపేట నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా, శుక్రవారం రోజున పాలకవీడు మండల కేంద్రం లో మండల పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి అంజిరెడ్డి అధ్యర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వం అధ్యర్యంలో జిల్లా ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో ముందు ఉంచిన వ్యక్తిని, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేక జగదీశ్వర్ రెడ్డి పై వ్యక్తిగత దూషణలకు పాలుపడుతున్నకాంగ్రెస్ నాయకులు వచ్చే ఎన్నికల్లో అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రజలు తగిన బుద్ది చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలుగోన్నారు.

## రికార్డ్ నమోదు పై పంచాయితీ కార్యదర్శులకు అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా డి ఎల్ పి ఓ నారాయణరెడ్డి**



**పాలక వీడు, జులై 18(ప్రజా జ్యోతి):** శుక్రవారం రోజు న సూర్యాపేట డివిజన్ లెవెల్ పంచాయితీ ఆఫీసర్ నారాయణరెడ్డి, నేరేడుచర్ల మండలం పరిధిలోని దిర్శించర్ల గ్రామ పంచాయతీ రైతు వేదిక నందు పాలకీడు, నేరేడుచర్ల గ్రామ పంచాయతీ రికార్డ్ అప్డేట్ చేయుట పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నేరేడుచర్ల ఎంపీడీఓ డి. సోమసుందర్ రెడ్డి, ఎంపీవో జి. హరిసింగ్, పాలకీడు ఎంపీవో కె. వీరయ్య,రెండ మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళలనుకోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం





**వడ్డీలేని రుణాలిచ్చి స్వయం సమృద్ధి సాధించేలా తోడ్పాటు**

**వడ్డీ రాయితీ కింద 3.14కోట్లు, ప్రమాద బీమా కింద 40లక్షల చెక్కులు అందజేత**

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**మిర్యాలగూడ, జులై 18,(ప్రజాజ్యోతి):** స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఆర్థిక,జీవన ప్రమాణాల పెంపు, ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలు– 2025 నియోజకవర్గస్థాయి సమావేశం శుక్రవారం పట్టణంలోని ఎస్వీ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధిరుణాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు, సభ్యుల వ్యక్తిగత రుణ, ప్రమాద బీమా పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు ప్రభుత్వ అందిస్తున్న ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకుని చైతన్యవంతులై సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు, అక్షరాస్యతపెంపొందించుకోవాలన్నారు. క్రమం తప్పకుండా సంఘ సమావేశ ఏర్పాటు చేసుకొని నాయకత్వ లక్షణాలుపెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించే ప్రచారకర్తలుగాపనిచేయాలన్నారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పెట్రోల్ బంకులు,అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సుల నిర్వహణ తదితర రంగాల్లో ప్రభుత్వ సంస్థ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో 6 మండల మహిళా సమాఖ్య ల ఆధ్వర్యంలోని 202 గ్రామ సంఘాల పరిధిలో 4,129 స్వయం సహాయక సంఘాలలో 48,713 మంది సభ్యులు న్నారన్నారు.గత ఏడాది 2247 మహిళాసంఘాలకు 122 కోట్ల బ్యాంకు రుణాలు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో 3,911 సంఘాలకు గాను 180 కోట్ల రూపాయలు బ్యాంకు రుణాల లక్ష్యాన్ని నిర్దేశించగా, 408 సంఘాలకు రూ 52.77 కోట్ల బ్యాంకు రుణాలు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యులకు అదనపు జీవనోపాధి కొరకు ఎంటర్ప్రైజెస్ కింద గత ఆర్థిక సంవత్సరం 2,167 మంది సభ్యులకు 31.25 కోట్ల బ్యాంకు, స్త్రీ నిధి రుణాలను అందించినట్లు తెలిపారు. గత ఏడాది 1,040 మంది సంఘ సభ్యులకు 11.5 4 కోట్లు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో ఇప్పటివరకు 166 సంఘాలకు రూ 2.31 కోట్ల రుణాలను స్త్రీ నిధి రుణాల రూపంలో అందించినట్లు తెలిపారు. వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా వడ్డీ రాయితీ కింద 3,629 సంఘాలకు రూ 3.14 కోట్ల రూపాయల విలువైన చెక్కును ఎమ్మెల్యే చేతులమీదుగా సంఘం సభ్యులకు అందించారు. అదేవిధంగా రుణబీమా పథకంలో 27 మంది సభ్యులకు 25.53 లక్షల రుణబీమా, ప్రమాద బీమా పథకం కింద నలుగురి సభ్యులకు రూ 40 లక్షల రూపాయల చెక్కులను అందించారు. నియోజకవర్గంలోని దామరచర్ల మహిళా రైతు ఉత్పత్తిదారుల ఫెడరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 51 మంది రైతు ఉత్పత్తి దారులతో సంఘం ఏర్పాటు చేసుకొని రైతులు పండిస్తున్న బత్తాయి, మిర్చి, కందులను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఎఫ్ పి ఓ ద్వారా ఎరువుల షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణలో భాగంగా నియోజకవర్గంలోని 139 ప్రభుత్వ పాఠశాలల్లో రూ 3.37 కోట్ల విలువ గల మౌలిక వసతుల కల్పన పనులు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టడం ద్వారా 75 సంఘాలకు రూ 17.18 లక్షల రూపాయల ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ, అడవిదేవులపల్లి ఎంపీడీవోలు శేషగిరి శర్మ, రమేష్, జిల్లా సమాఖ్య కోశాధికారి నవ్య, జ్యోతి, అపర్ణ, నాగమణి, నాగమ్మ సావిత్రి, ఏపీవోలు కృష్ణమూర్తి, ఝాన్సీ, దిలీప్ కుమార్, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**త్రిపురారం జులై 18 (ప్రజా జ్యోతి):** మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో బారాస మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం నుండి స్వరాష్ట్ర సోదరులు ప్రత్యేక భూమిక పోషించి కెసిఆర్ కు జిల్లాలోనే అండదండగా నిలిచి పదేళ్ల మంత్రిగా పనిచేస్తున్న జగదీశ్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు, దస్తగిరి, సుధాకర్ రెడ్డి, జంగిలి శ్రీనివాస్ యాదవ్, నగిరి వెంకన్న, చింతకాయల యాదయ్య, పడిశల శేఖర్, నగిరి శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దూకుడు

**స్థానిక ఎన్నికలవేళ కాంగ్రెస్ పార్టీ దూకుడు**

**మంత్రి ఉత్తమ్ సమక్షంలో భారీగా చేరికలు**



**చింతలపాలెం జూలై 18 (ప్రజా జ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ చింతలపాలెం మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకెళ్తోంది. స్థానిక రాజకీయాలలో పట్టు సాధించాలని పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో చింతలపాలెం మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో 25 కు పైగా కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో దోర్నల కృష్ణారెడ్డి, సీతారామిరెడ్డి, చిలకల రోషిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి, జానయ్య, షేక్ పీరా తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ వేములూరి రంగాచారి, గ్రామశాఖ అధ్యక్షుడు గోపిరెడ్డి నాగార్జునరెడ్డి, మల్లెల కొండారెడ్డి, మార్తాల బాల్ రెడ్డి, కోటియా, ప్రసాద్, షబ్బీర్, హుస్సేన్, బాలు, సైదా, గండరపు రాములు పాల్గొన్నారు. ఈ చేరికల తో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడంతో పాటు, స్థానిక రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**హాలియా,జూలై18(ప్రజా జ్యోతి) :** మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం హాలియా పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి హాజరై మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి భీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పురుషోత్తం,మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు,బీవీ రమణ రాజు, మాజీ సర్పంచ్ సంధ్యా రాము నాయక్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, మనాది పురుషోత్తం యాదవ్, మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్, షేక్ మక్బూల్,షేక్ జానీ,షేక్ కరీం, షేక్ హుస్సేన్,గుంటక మధుసూదన్ రెడ్డి,దుండిగళ్ల శ్రీను,ఆవుల సైదులు,కొట్టాల శ్రీను,నిమ్మల రాజగోపాల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు





కోదాడ డివిజన్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

డివిజన్లో 4171 నూతన కార్డులు

కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కార్డులు 9201

**కోదాడ టౌన్, జూలై 18 (ప్రజాజ్యోతి):** కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం రోడ్డులో గల దేగ బాబు ఫంక్షన్ హాల్ నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి, జిల్లా కలెక్టర్ తేజస్నంద్ లాల్ తో కలిసి నూతన రేషన్ కార్డుల పంపిణీ జరిగింది, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లాలోనే సన్నబియ్యం పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సీఎం ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ జిల్లాలోనే జరిపించారని కలెక్టర్ తేజస్ తెలిపారు. జిల్లాలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, పేద ప్రజలు రేషన్ కార్డులు ఎప్పుడు వస్తాయో అని ఎదురు చూశారని, ఈరోజు ఆ శుభ సమయం వచ్చిందని తెలిపారు. కోదాడ డివిజన్లోని 6 మండలాల్లోని కోదాడ ,చిలుకూరు, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతే, మండలాలలోని 174 చౌక దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ జరుగుతుందిఅని తెలిపారు. కోదాడ డివిజన్లో నూతన రేషన్ కార్డులు 4171 అర్హులైన పేదవారికి రావడం జరిగిందని ,అలాగే కొత్త కుటుంబ సభ్యుల పేర్ల నమోదు అయినవి 9201 వచ్చినవని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన ,మీసేవ కేంద్రాలలో వచ్చిన దరఖాస్తులను విచారణ జరిపి అర్హులైన వారికి ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురు చూశారని గత ఏ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదని గుర్తు చేశారు ,తమ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఎల్లప్పుడూ కొత్త పథకాలను ప్రవేశపెడుతుందని దానిలో భాగంగా హుజూర్నగర్ నందు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిగతా క్యాబినెట్ మంత్రులు ఆలోచించి హుజూర్నగర్ నందు సన్న బియ్యం పథకం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారని ,అలాగే జూలై 14 వ తారీఖున సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి గ్రామం నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభించారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎంత ఖర్చైనా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించాలని రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు. ప్రతి శాసనసభ్యుడికి ఈ కార్యక్రమం ఎంతో తృప్తిని ఇచ్చిందని అన్నారు. దశాబ్ద కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న ఎవ్వరూ పట్టించుకోలేదని ,తమ ప్రభుత్వం పేదలను వారి కుటుంబాలను ఆదుకోవాలని సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులను అందజేస్తున్నామని తెలిపారు. రేపటినుండి మండల కేంద్రాలలో నూతన రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్య అని కోదాడ డివిజన్లో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఇండ్లు మంజూరైన కుటుంబాలకు నూతన బట్టలు కూడా పంపిణీ చేసి వెళ్లారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, అందరు జాగ్రత్త గా రేషన్ కార్డును భద్రపరచుకోవాలని, ప్రతి సంక్షేమ పథకాలకు ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ రెవెన్యూ అధికారి సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, మోతె మండల తాసిల్దార్, సీనియర్ అసిస్టెంట్ శైలజ, డిటి సూరయ్య, ఆర్ఐ రాజేష్ ,జగదీష్, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## 33 వ వార్డులో ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మీలా వంశీ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 18(ప్రజాజ్యోతి):బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు 33 వ వార్డు ఇంచార్జ్ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం నాడు శ్రీరామ్ నగర్ కలెక్టరేట్ రోడ్డు వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వార్డ్ లోని శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ వన్ నుంచి రోడ్ నెంబర్ 6 వరకు రోడ్డు మార్గాలను తెలియజేసే పేర్లతో ఇనుప స్తంబాలని నిర్మాణం చేసి ఆయా రోడ్ల వద్ద ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మీలా వంశీ మాట్లాడుతూ మాజీ మంత్రి తెలంగాణ సూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని జగదీశ్వర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.తాము శ్రీరామ్ నగర్ లో రోడ్ల నిర్మాణం కోరినప్పుడు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వెంటనే నిధులు మంజూరు చేయించారని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.తన సొంత ఖర్చులు 20000 ఖర్చుపెట్టి శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 1 నుంచి రోడ్ నెంబర్ 6 వరకు ఐరన్ రాడ్లతోని నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నేమ్ బోర్డుల ద్వారా ప్రజలకు చిరునామా తెలియడం సులభంగా ఉంటుందని ఆయన అన్నారు.మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆశీస్సులతో తాను వార్డులో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద నిరంతరం అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి ప్రజలకు తన వంతు సేవ చేస్తున్నాని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు తలకోట లక్ష్మయ్య,వెంపటి శబరినాద్,మంచాల శ్రీనివాస్ గుప్తా,శ్రీరంగం రాము,యామ సంతోష్,ఇంకా వార్డుకు చెందిన నాయకులు మహంకాళి శివ,వెంపటి శ్రీను,రాజేష్,గూడూరు రవి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

– సీఎం సహాయక నిధి పేద ప్రజలకు ఓ వరం

– ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి



**చౌటుప్పల్, జూలై 18 ( ప్రజా జ్యోతి )** సీఎం సహాయక నిధి పేద ప్రజలకు ఓ వరం లాంటిదని చౌటుప్పల్ ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిలు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలలో చికిత్స పొందిన వివిధ గ్రామాలకు చెందిన పలువురు పేద,మధ్య తరగతి కుటుంబాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయక నిధి ద్వారా మంజూరైన చెక్కులను లక్కారం క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వారు అందజేశారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల కాలంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఏకకాలంలో రైతులకు, లక్షల రుణమాఫీ, రైతు భరోసా, యువతకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, హాస్టళ్లో విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలపెంపు, తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అర్హులందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీ తీర్మానం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇలా గొప్ప అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం దాన్నారు , రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కుల మంజూరు కి సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్, బోయినపల్లి అరుణ్ కుమార్, నాయకులు మాజీ ఎంపిటిసి బద్దం కొండల్ రెడ్డి, మాధగోని శేఖర్ గౌడ్, బోయ అంబేద్కర్, వీరమల్ల సత్తయ్య గౌడ్, ఊదరీ శ్రీనివాస్, కడగంచి జనార్దన్, పల్లె వెంకటేష్ గౌడ్, నందగిరి పరమేష్ గౌడ్, బోయ యాదయ్య,, గూడూరు బాలవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## పిల్లలమర్రిలో జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సూర్యాపేట రూరల్ జూలై 18(ప్రజా జ్యోతి):**మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో మాజీ మంత్రి,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.శ్రీ ఎరకేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లను పంచారు.అనంతరం దేవాలయ ప్రాంగణంలో మామిడి మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షులు బంగారి శ్రీనివాస్, నాయకులు రాపర్తి మహేష్ కుమార్, దాసరి శంకర్, జెరిపోతుల సత్యనారాయణ, బిక్షం, టి.సత్తయ్య, రోహిత్, ఉపేందర్, కర్ణాకర్, శ్రీనివాస్, అంజయ్య, కృష్ణ, నాగరాజు, మహేష్, చింటు, అశోక్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న శ్రావణమాసం తొలి బోనాల జాతర



**నల్గొండ జులై 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):** “శ్రావణమాసం తొలి బోనాల జాతర” తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంగం అధ్యర్యంలో నల్లగొండ జిల్లా ధర్వేశిపురం లో శ్రీ శ్రీ రేణుక యల్లమ్మ తల్లి దేవాలయం లో ఈనెల 27 నా 11ఉదయం గంటలకు జరుపబడును అని ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం తెలిపారు. శుక్రవారం ధర్వేశిపురం సదాశివ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రావణమాసం తొలి బోనం జాతర నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. బోనాల జాతర కమిటీ కన్వీనర్ ఏడుకొండల సత్యవతి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ గా రాధారపు బిక్షపతి, గంగాధర వెంకటేశ్వర్లు ని మరి కొంత మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆమంచి రాజలింగం మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడమే మన కుమ్మరి బోనం అమ్మవారికి సమర్పించడం అని తెలిపారు. ఆషాడంలో హైదరాబాదులో తెలంగాణ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తొలి బోనం పెట్టడం జరుగుతుంది. అలాగే జిల్లాలో కూడా శ్రావణమాసం తొలి బోనం శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మన కుమ్మర్లు అందరం కలిసికట్టుగా బోనాలను చేసి ఆ యొక్క అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడానికి ప్రతి ఒక్కరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర కార్యవర్గం రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి రమేష్, చిట్టిమల్ల దశరథ, నిదానంపెల్లి వెంకటస్వామి, కంభంపాటి సతీష్, కంచర్ల రాము, తాడూరి చంద్రం, నిమ్మనకోటి లింగయ్య, ఆమంచి శరత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు



**హుజూర్ నగర్, జులై 18( ప్రజా జ్యోతి):** పట్టణంలోని మౌలిక సమస్యలపై భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి శుక్రవారం సిపిఎం పార్టీ తరపున వినతిపత్రం అందించినట్టు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు మంత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళుతున్నందుకు అభినందనలు తెలిపామన్నారు. పట్టణంలోని కొన్ని మౌలిక సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరామన్నారు. మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన సమస్యల్లో పట్టణంలోని వంద పడకల హాస్పటల్లో గుండె జబ్బుల డాక్టర్ నియమించాలని, హాస్పటల్లో పూర్తిస్థాయిలో డాక్టర్లను, సిబ్బందిని నియమించాలని, వివిధ రకాల రక్త, మూత్ర పరీక్షలను సూర్యాపేట హాస్పటల్ కు పంపకుండా ఇక్కడే చేసే విధంగా చూడలని, హాస్పటలను జిల్లా కేంద్ర హాస్పిటల్ గా గుర్తించేందుకు చొరవ తీసుకోవాలని కోరమన్నారు. పశువుల హాస్పటల్లో డాక్టర్లు లేరు డాక్టర్లను సిబ్బందిని నియమించడం, మందులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపామన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన ఎన్ఎస్పి కాలవ లైనింగ్ పనులను నాణ్యతతో చేసేందుకు కాంట్రాక్టర్లను ఆదేశించగలన్నారు. రామస్వామి గుట్ట వద్ద మంత్రి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇండ్లను త్వరితగతిన పూర్తిచేసి పేదలకు అందించాలన్నారు. రైతాంగం సాగర్ ఎడమ కాలువ నీటి కోసం ఎదురుచూస్తున్నారని రైతాంగం ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే నీటి విడుదల ప్రకటన చేయాలని మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో కోరామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పల్లెవెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకటనారాయణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీలం శ్రీను, చిన్నం వీరమల్లు, పట్టణ కమిటీ సభ్యులు చింతకాయల పర్వతాలు, చింతకాయల మల్లయ్య, ఇంటి తిరపయ్య, మదూరి నరసింహ చారి, పంగ వెంకటి, శీలం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**హాలియా,జూలై18(ప్రజా జ్యోతి)** రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను శుక్రవారం నాగార్జునసాగర్ లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వద్ద నాగార్జునసాగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్కును శాలువాతో సన్మానించారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ అయిత గోని మధు,మణిదీప్ లు ఉన్నారు.



## ఆగస్టు 3న జరుగు వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయండి



**సూర్యాపేట టౌన్,జూలై 18(ప్రజాజ్యోతి):**ఆర్యవైశ్యులు కేవలం సమాజ సేవలోనే కాకుండా రాజకీయాలను కూడా శాసించే విధంగా రాణించాలని వైశ్య రాజకీయ రణభేరి వ్యవస్థాపకులు, మలిదశ ఉద్యమకారులు కాచం సత్యనారాయణ తెలిపారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆగస్టు 3న జరుగు వైశ్య రాజకీయ రణభేరి సభ పోస్టర్ను సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు కేవలం ఆర్యవైశ్యుల ఓటు బ్యాంకు ను మాత్రమే వాడుకొని పబ్బం గడిపారని తెలిపారు.గడిచిన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు కూడా కేవలం ముఖ్యమంత్రులకు తొత్తులుగా మారి ఆర్యవైశ్యుల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు.జనబా దమాషా ప్రకారం ఆర్యవైశ్యులకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రేపు జరగబోవు ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా పోరాటాలకు ఖిల్లా అని,ఆగస్టు 3న హైదరాబాదులో జరిగే రాజకీయ రణభేరి సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి పాలకులకు మన సత్తా ఏమిటో చూపాలన్నారు.పార్టీలకతీతంగా జరుగు ఈ రణభేరి సభకు పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు తరలిరావాలని తెలిపారు.జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు బండారు రాజా,పొలిటికల్ చైర్మన్ కక్కిరేణి శ్రీనివాస్,కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్,ఆర్యవైశ్య ప్రముఖులు కర్నాటి కిషన్,బొమ్మిడి లక్ష్మినారాయణ,సింగిరికొండ రవీందర్,తోట శ్యాంప్రసాద్,బుక్క ఈశ్వరయ్య,రాచర్ల కమలాకర్,గరినే శ్రీధర్,నాగన్న,నరేంద్ర విద్యాసాగర్,కలకోట లక్ష్మయ్య,గుండా శ్రీధర్,బిక్కు మల్ల కృష్ణ,వెంపటి శబరీ,చల్లా లక్ష్మయ్య,శ్రీరంగం రాము,రాచకొండ శ్రీనివాస్,మిట్టపల్లి రమేష్ చల్లా లక్ష్మీప్రసాద్,కొండ శ్రీనివాస రావు,బచ్చు పురుషోత్తం,కృష్ణ,సోమ ప్రవీణ్ కుమార్,వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేట టౌన్, జూలై 18(ప్రజాజ్యోతి):మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని 43వ వార్డ్ నెహ్రూ నగర్ లో మాజీ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీలక్ష్మీ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాయకులు బత్తుల రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రమీల,కౌసల్య,జ్యోతి,రోజా,రత్నమాల,మైసమ్మ, జానకమ్మ, స్వప్న కుమారి,మంగమ్మ,రాములమ్మ శంకర్, మస్తాన్, వెంకన్న, రవి, వెంకటేష్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవఖానాలలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

-సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**హుజూర్ నగర్, జులై 18 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ దవఖానాలలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం పట్టణం లోని ఏరియా హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో సాధరణ డెలివరీల సంఖ్య పెంచాలని, హాస్పిటల్ కి వచ్చే రోగులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని, శానిటేషన్ సక్రమంగా ఉండాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, రోగులకు కావలసిన మందులు సిద్ధం చేసుకోవాలని, నార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలని, డైట్ సరిగా అందించాలని కలెక్టర్ అన్నారు. హుజుర్నగర్ ఎన్ ఎస్ పి క్యాంపు నుండి వచ్చిన 45 సంవత్సరాల ఆతుకూరి సతీష్ ను లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నందువలన కలెక్టర్ అతనిని పరామర్శించి, డాక్టర్స్ ఎలా చూస్తున్నారని, ఆహారం సరిగ్గా ఇస్తున్నారా లేదా, మంచిగా ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు. ఆర్ ఎం ఓ సిబ్బంది కొరత ఉన్నదని కలెక్టర్ కి సూచించగా, సిబ్బంది కొరత మా దృష్టిలో ఉన్నదని దాని గురించి కమిషనర్ తో మాట్లాడతానని చెప్పారు. మోడల్ హౌజింగ్ కాలనీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



హుజూర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న హౌజింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాలనీ లో పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరలో లబ్ధిదారులకి అందజేయాలనీ సూచించారు. రోడ్లు, ఎలక్ట్రిసిటి, నీటి వసతి త్వరగా ఏర్పాటు చేయాలని, వర్షాకాలం కావున రోడ్లకి ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆర్ ఏం ఓ డాక్టర్ రవికుమార్, గైనకాలజిస్ట్ డా,, సింధు, జనరల్ సర్జన్లు వెంకటాద్రి, సునీల్ కుమార్, డ్యూటీ డాక్టర్ సంతోష్, హౌ జింగ్ డి ఈ సిధార్థ, డిప్యూటీ ఈఈ జంగయ్య, ఏ ఈ సాయిరాం, వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నిర్దేశించిన గమ్యాలను చేరుకోవాలి





-పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్...

**హుజూర్ నగర్ జూలై 18 (ప్రజా జ్యోతి)** కాలేజీ స్థాయిలోనే విద్యార్థులు నైపుణ్యత కలిగి పోటీ పరీక్షలకు సిద్ధపడి చదవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం హుజూర్నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఆకస్మికంగా తనిఖీ చేసి, నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనాన్ని పరిశీలించి గుత్తందారులను పనులు త్వరగా పూర్తి చేయాలని క్వాలిటీలో రాజీ పడకుండా ప్రతివారం పనుల పురోగతిపై నివేదిక అందించాలని కలెక్టర్ అన్నారు. బీహార్ నుండి వచ్చిన కూలీల చిన్న పిల్లలను చూసి చిన్న పిల్లలను పనుల వద్దకు తీసుకురావద్దని, వారిని దగ్గర్లో ఉన్న అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని ఐసిడిఎస్ సిబ్బందిని ఆదేశించారు. తదుపరి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం సైన్స్ విద్యార్థుల క్లాసులోకి వెళ్లి సైన్స్ లో ఎలక్ట్రానిక్స్ సబ్జెక్టు మీద క్లాసు తీసుకున్నారు.వనజ అనే విద్యార్థిని లేపి పారడే మొదటి సూత్రాన్ని చెప్పవలసిందిగా కోరగా విద్యార్థిని సమాధానం చెప్పడం వలన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి కలెక్టర్ విద్యార్థులకు మోటివేషన్ పై క్లాస్ తీసుకొని విద్యార్థులు కష్టపడి చదవాలని, ఏదో ఒక రంగంలో నైపుణ్యత సాధించాలని కష్టపడితే ఫలితం అదే వస్తుందని అందుకుగాను ప్రతి ఒక్కరు కష్టపడి చదివి పోటీ పరీక్షలకు సిద్ధపడి, పెద్ద పెద్ద గ్రూప్ వన్ ఉద్యోగాలు సాధించాలని, తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలంగా మంచి స్థానాలలో ఉండాలని, అలా చదువుకోవడం వలనే మేము కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, ఎమ్మార్వోలు అయినామని మమ్మల్ని ప్రేరణగా భావించి చదువుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ నాగార్జున రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ గుంటుపల్లి శ్రీనివాస్, కెమిస్ట్రీ లెక్చరర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నాంపల్లి,జులై,18(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమనేత, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బి ఆర్ ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్లు ఒకరికొకరు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి స్వరాష్ట్ర సోదరులు ప్రత్యేక భూమిక పోషించారన్నారు. పదేళ్లుగా మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో



పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి...

ఆత్మగౌరవంతో జీవించాలి

– పిడి శేఖర్ రెడ్డి



**హాలియా, జూలై18(ప్రజా జ్యోతి)** మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని పిడి శేఖర్ రెడ్డి అన్నారు.శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోని లక్ష్మి నరసింహ గార్డెన్స్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గస్థాయి లో నిర్వహించిన ఇందిరా మహిళ శక్తి సంబురాల్లో పాల్గొన్నారు.వడ్డీ లేని రుణాలు చెక్కులను మహిళ సంఘాల సభ్యులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ అద్దె బస్సులు,పెట్రోల్ పంపులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేయిస్తుందని చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సర్కారు లక్ష్యంగా పెట్టుకొని ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలను మహిళలకు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సంఘ బంధం సభ్యులై ఉండి అకాల మరణం చెందిన సభ్యులకు ప్రమాద బీమా పథకం కింద మంజూరైన రూ.90,54000 ల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఏపీ డి శ్రావణ్ కుమార్,డిపిఎంలు రామలింగయ్య,వీరయ్య, ఏపీఎంలు కళావతి లక్ష్మీనారాయణ, అశోక్, నరసింహ, యాదయ్య, జి.లలిత,ఆర్ ఎం శ్రీలేఖ,పి పి నరసింహ, బాలు నాయక్, విజయ్ కుమార్ తంగమణి, శేఖర్, సత్యనారాయణ, లింగయ్య,వెంకటమ్మ,వివో ఏలు, మండల సమాఖ్య అధ్యక్షులు, గ్రామ సంఘం అధ్యక్షులు,సంఘ బంధం సభ్యులు పాల్గొన్నారు.

## బుద్ధవనం ను సందర్శించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి



**నాగార్జునసాగర్ జులై 18 (ప్రజాజ్యోతి)** తెలంగాణ పర్యాటక శాఖ లో అత్యంత ప్రఖ్యాత కలిగిన నాగార్జునసాగర్ బుద్ధ వనము ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం సందర్శించారు. నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా ఆయన నాగార్జునసాగర్ ను సందర్శించారు,అనంతరం బుద్ధవనం ను సందర్శించారు ఈ సందర్భంగా బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం ప్రాజెక్టు విశేషాలను ఉపముఖ్యమంత్రి కి తెలియజేశారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బుద్ధవనం లోని బుద్ధ పరిశ్రమ అనంతరం ధ్యానం చేశారు.ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు.అనంతరం బుద్ధ వనంలోని సమావేశ మందిరంలో బుద్ధవనం ప్రాజక్ట్ విశేషాలతో కూడిన వీడియో చిత్రాన్ని ఉప ముఖ్యమంత్రి తిలకించారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి వెంట స్థానిక నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి,రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ లో ఘనంగా మాజీమంత్రి జన్మదిన వేడుకలు

మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్
ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బెంచీలు పంపిణీ
పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 18(ప్రజాజ్యోతి):మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సూర్యాపేట జిల్లా ను వేలకోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్ అన్నారు.శుక్రవారం స్థానిక అంబేద్కర్ నగర్ నందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జన్మదిన వేడుకలను పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు బెంచీలను బహుకరించారు. ఈ సందర్భంగా గోపగాని వెంకటనారాయణ మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేటలో జిల్లా కేంద్రంలో సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేశారని,అలాగే సూర్యాపేటకు మెడికల్ కాలేజీ తీసుకొని వచ్చారని ఆయన తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలో మహాప్రస్థానం నిర్మించారని పట్టణంలో అనేక వార్డులలో పార్కుల నిర్మాణం చేశారని ప్రతి వార్డులో కూడా అంతర్గత రోడ్లను నిర్మాణం చేశారని,మెయిన్ రోడ్ విస్తరణ చేశారని అన్నారు.సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదినం అంటే అందరికీ పండుగ రోజు అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. జగదీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా సూర్యాపేట పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.వార్డులోని దాదాపు 400 ఇళ్లకు స్వీట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, వెన్న శ్రీనివాస రెడ్డి, బత్తుల రమేష్, ఎల్గూరి రాంబాబు గౌడ్, మట్టరాజు యాదవ్, బొల్లెద్దు జానీ, షకీల్, వార్డు నాయకులు వెంకన్న, రమణ, శంభయ్య, రహీం, బిట్టు శివ, విజయ్, నవీన్, వెంకన్న,రమణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ లోకి పట్టణవాసులు.

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రచ్చ యాదగిరి,
బూరుగు వెంకటేశం.



**రామన్నపేట జూలై 18 ప్రజా జ్యోతి.** చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ లోకి రామన్నపేట పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి ని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా, బూరుగు వెంకటేశం ను రాష్ట్ర కమిటీ సలహా మండలి సభ్యులుగా నియమిస్తూ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ చేనేత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి నివేదిక రాష్ట్ర కమిటీకి అందజేస్తామన్నారు. రాష్ట్రంలో ఏ వృత్తిదారులకు లేనివిధంగా చేనేత వృత్తిదారులకే జియో టాగ్ విధానం అమలు చేయడం సరికాదని, చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరికి జియో ట్యాగ్ నెంబర్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వృత్తి పరిరక్షణతో పాటు పద్మశాలీయుల శ్రేయస్ కోసం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. నియామకానికి కృషిచేసిన అధ్యక్షులు రాపోలు వీర మోహన్, ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, కోశాధికారి జెల్ల రఘు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ, మండల పద్మశాలి సంఘం నాయకులు, వృత్తిదారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు

పెన్ పహాడ్ మండలం జూలై 18(ప్రజా జ్యోతి):



, పుట్టినరోజు సందర్భంగా పెన్పహాడ్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వికాస సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆనందోత్సవాల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మొదటి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు. సూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రదాత బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సూర్యాపేట నియోజకవర్గంలో మారుమూల తండాలకు గ్రామాలకు కాళేశ్వరం జలాలు తీసుకువచ్చి బీడు భూములను పచ్చని పంట పొలాలుగా మార్చిన ఘనత జగదీష్ ఆయురారోగ్యాలతో ఉండి నిండు నూరేళ్ల ఆయుషు కలిగి పేద ప్రజలకు సేవ చేయాలని ప్రత్యేక పూజలు నిర్వహించి శివాలయంలో శివలింగానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జడ వీరయ్య, మాజీ మండల శేఖర్, మాతంగి అరవిందు, కత్తి ఉపేందర్, గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్, రామయ్య, ఎరుకల సైదయ్య, నన్నేపంగా సామెల్,శ్రీ పద నాగరాజు, మసనం నిఖిల్, రేపల్లె గణేష్, మధ్యల నరసయ్య, రంగమ్మ, రంబయమ్మ, చెరుకుపల్లి సావిత్రమ్మ, అన్నపూర్ణమ్మ, జల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు భోజనం కూడా పెట్టడం లేదు



బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు నల్పరాజు రమేష్ విమర్శ
పాఠశాలలను సందర్శించిన బిఆర్ఎస్వి నాయకులు
సంస్థాన్ నారాయణపురం,

**జూలై 18, (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు కనీసం సరిపడ భోజనం కూడా పెట్టడం లేదని బిఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు నల్పరాజు రమేష్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ప్రాథమికోన్నత పాఠశాలను విద్యార్థి యువజన విభాగం నాయకులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులతో వంట మనుషులతో మాట్లాడారు. విద్యార్థులకు సరిపడా భోజనం అందడం లేదని విద్యార్థులు వివరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి విద్యార్థులకు సరిపడా భోజనం అందడం లేదని నిలదీశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక పాఠశాలల్లో వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదని విద్యార్థులే రోడ్లపైకి వస్తున్నారని గుర్తు చేశారు. కొన్ని పాఠశాలల్లో, వసతి గృహాలలో నాణ్యమైన భోజనం లభించక విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని ఆరోపించారు. ఇక్కడ కూడా విద్యార్థులకు సరిపడా నాణ్యమైన భోజనం అందించకుంటే బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగమ అధ్యక్షుడు ఆడెపు సురేష్ కుమార్, విద్యార్థి విభాగమ అధ్యక్షుడు పగిర్ల శ్రీకాంత్, నియోజకవర్గ కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్ కుమార్, నోముల సుకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ



– వాహదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి
– చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి



**చౌటుప్పల్, జూలై 18 ( ప్రజా జ్యోతి )** వాహనదారులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామ సమీపంలో ఉన్న టోల్ ప్లాజా వద్ద శుక్రవారం సాయంత్రం వర్షం కురుస్తున్నప్పటికీ వర్షాన్ని లెక్కచేయకుండా ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ (నాకబందీ) చేశారు. వాహనాలలో ఏమైనా నిషేధిత వస్తువులను, మత్తు పదార్థాలను తరలిస్తున్నారేమోననే అనుమానంతో అన్ని రకాల వాహనాలను ఆపి తనిఖీ చేశారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను కట్టించుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించాలని, లైసెన్సులు లేకుండా, మైనర్లు వాహనాలను నడపవద్దని, తమ వాహనాలలో మత్తు పదార్థాలను, నిషేధిత వస్తువులను తరలించవద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోయిన, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన, నిషేధిత వస్తువులను, మత్తు పదార్థాలను తమ వాహనాలలో తీసుకువెళ్లిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసిపి మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఏసీపీ, ఇన్స్పెక్టర్ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్లు, ఏసైలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి

**కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పరశురాములు**




**మిర్యాలగూడ,జూలై18, (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో కుల దురహంకార ఘటనలు పెరిగిపోతున్నాయని, ఏడాది కాలంలోనే 10 కులదురహంకార హత్యలు జరిగాయని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశు రాములు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్ రావుపేట గ్రామంలో నలుగురి మల్లేష్ (26) అనే యువకుడు ప్రేమించిన యువతిని కాపురానికి తీసుకెళ్లేందుకు వచ్చిన సందర్భంలో యువతి తండ్రి, బాబాయిలు కత్తులతో దాడి చేసి మల్లేష్‌ను హత్య చేసినట్టు తెలిపారు. మల్లేష్ తక్కువ కులానికి చెందినవాడు అన్నదే ఈ హత్యకు ప్రధాన కారణమని చెప్పారు. ఇది పూర్తిగా కులదురహంకార హత్య అని ఖరారు చేశారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి చేసిన కులాంతర వివాహిత రక్షణ చట్టం వాగ్దానం ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అప్రమత్తమై ఆ చట్టాన్ని తీసుకురావాలని, కులాల పేరుతో జరుగుతున్న హత్యలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఎన్.మల్లేష్ హత్యలో పాత్రధారులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. హంతకులకు కఠిన శిక్షలు విధించాలన్నారు. కులాంతర వివాహితలకు ప్రత్యేక రక్షణ కల్పించే చట్టం వెంటనే తీసుకురావాలన్నారు. మేజర్లు అయిన జంటల రక్షణ పోలీస్ శాఖ ఖచ్చితంగా కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఈ తరహా హత్యలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కులం, మతం, ప్రాంతం అనే అడ్డంకులు ప్రేమ, వివాహాల్లో ఉండకూడదని, రాజ్యాంగం అందించిన హక్కులకు భంగం కలిగించకూడదన్నారు. ప్రజాస్వామిక భావజాలం కలిగిన ప్రతి ఒక్కరూ మల్లేష్ హత్యను ఖండించాలని కోరారు.

# ఫీజు రీయంబర్స్ మెంట్స్ పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**హాలియా,జూలై18(ప్రజా జ్యోతి)** పేద విద్యార్థుల ఉన్నత చదువుల కు కోసం చెల్లించాల్సిన ఫీజు నెంబర్స్ మెంట్ స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియా పట్టణంలో డివిజన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 లో ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చి సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థుల చదువుకు ఫీజులు చెల్లించారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మార్చి తుంగలో తొక్కాలని చూసిందని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్ మరిచిన ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. పెద్ద రంగ




సమస్యలపై ఈనెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోయే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోరే రమేష్,డివిజన్ అధ్యక్షుడు నల్లవెల్లి జగదీష్, సాయి,వర్షిత్,శివ, నరేష్,ఇమ్మానుయేల్,నరేష్, బ్రహ్మం,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు పడే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తెలంగాణ ఉద్యమకారులు కల్లెం సురేందర్ రెడ్డి**



**చండూరు జులై 18 (ప్రజా జ్యోతి)** వర్షాలు పడుతున్న సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ ఉద్యమకారులు కల్లెం సురేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చండూరులో మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి వర్షాలు పడుతున్న సమయంలో బయటకు వెళ్ళేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి అదేవిధంగా వర్షపు నీరు రోడ్డుపై నిలిచి గుంటలు కనిపించవు దీనివల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు చెట్ల కింద ఉండవద్దు అని వర్షంలో ఫోన్ మాట్లాడవద్దని వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆహారం నీరు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు.

# పుల్లెంల కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీ

**చండూరు జులై 18(ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామపంచాయతీ పరిధిలోని కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్ల పంపిణీలో భాగంగా చండూరు ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఎక్సైజ్ ఏస్ ఐ కుర్మా నాయక్ ఆధ్వర్యంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పై అవగాహన కలిస్తూ కల్లుగీత కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఇక నుంచి కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేయించిందని కల్లుగీత కార్మికుల ప్రమాద నివారణకు భరోసా అని కొనియాడారు. కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్లను గీత కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం,మాజీ ,అఖిల భారత గౌడ సంఘం మండల అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్,పుల్లెంల గౌడ సంఘం అధ్యక్షులు బోయపల్లి శంకరయ్య గౌడ్, ఉపాధ్యక్షులు



గండు కేశవులు గౌడ్, పాలకూరి యాదయ్య గౌడ్,మొగుదల అంజయ్య గౌడ్, బోయపల్లి శంకరయ్య గౌడ్,నకిరేకంటి వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళి చెరువులో వ్యక్తి గల్లంతు



**పాలక వీడు, జులై 18(ప్రజా జ్యోతి):** పాలక వీడు మండలం కోమటికుంట గ్రామం ఊరు చెరువులో గురువారం సాయంత్రం ఐదు గంటలకు రాతికింది చిన్న లింగయ్య( 50) అనే వ్యక్తి ట్యూబ్ సహాయంతో చేపల వేటకు చెరువులోకి వెళ్లి వలవేస్తుండగా వర్షం గాలితో రావడంతో, ట్యూబ్ తిరగల పడటంతో వ్యక్తి చెరువులో మునిగిపోవటం జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారం తో పోలీస్ వాళ్ళు, ఫైర్ సిబ్బంది, జాలరులు గురువారం రాత్రి నుండి శుక్రవారం సాయంత్రం వరకు నిర్వరామంగా వెతికినా మనిషి ఆచూకీ తెలియటం లేదు. బొట్ సహాయంతో ఫైర్ రెస్క్యూ టీం వెతికినా ఫలితం లేకపోయిందని పోలీస్, ఫైర్ సిబ్బంది తెలిపారు. నీటిలో మునిగిన వ్యక్తి 24గంటల తరువాత చనిపోయిన ఉబ్బి నీటి పైకి వచ్చే అవకాశం ఉంది అని పలువురు అనుకొంటున్నారు.

# ఘనంగా మాజీ మంత్రి పుట్టినరోజు వేడుకలు

**14వ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్ డి జాకీర్ ఆధ్వర్యంలో అన్నదానం**

**ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలి**



**సూర్యాపేట టౌన్,జూలై 18(ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలని మాజీ రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ అనాధలు,వృద్ధులు,దివ్యాంగుల ఆశ్రమంలో 14వ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి జాకీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నిరంతరం అభివృద్ధి,ప్రజాసేవకై పరితపించే నాయకుడు జగదీశ్ రెడ్డి అని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సూర్యాపేట జిల్లాతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపారన్నారు. ఆయన చేసిన అభివృద్దే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిందన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జాకీర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వర్లు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,ఉప్పల ఆనంద్,మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం,నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపారస్తులుగా మారాలి





**స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ బంక్స్ ఏర్పాటు**

**మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది**

**బ్యాంకు లింకేజి ద్వారా 32.06 కోట్లు,12.99 కోట్ల వడ్డీ రాయితీ చెక్కు అందజేత**

**ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**కోదాడ టౌన్,జూలై 18( ప్రజా జ్యోతి):** మహిళలు వ్యాపారస్తులుగా మారేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ లోని మేళ్లచెర్వు కాశినాథమ్ పంక్షన్ హాల్ నందు జరిగిన కోదాడ నియోజకవర్గం లోని 6 మండలాల మహిళా సమాఖ్య సభ్యులతో ఇందిరా మహిళ శక్తి సంబరాలు -2025 లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎవరి మీద ఆధార పడకుండా స్వయంగా ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఎస్ హెచ్ జి ల ద్వారా ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందిస్తుందని తెలిపారు. ఎస్ హెచ్ జి ల ద్వారా టైలరింగ్, డైరీ పారం, కోళ్ల ఫారం,ఇందిరా మహిళా శక్తి ద్వారా క్యాంటీన్స్, బస్సు లు, బ్యూటీ పార్లర్,మిల్క్ పార్లర్, ఫిష్ మొబైల్స్ వాహనాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లాంటివి ఏర్పాటు చేసుకొనేందుకు రుణం అందించి స్వయంగా ఆర్థికంగా మహిళలు బలోపేతం కావాలని తెలిపారు.త్వరలో గోదాం లు,మునగాలలో మహిళలకి పెట్రోల్ బంక్ , అనంతగిరి మండలం శాంతి నగర్ లో అలాగే మునగాల మండలం రేపాల గ్రామంలో సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామని వీటి ద్వారా మహిళలు వ్యాపారం చేసి కోటీశ్వరులుగా మారాలని ఆకాక్షించారు.స్త్రీ నిధి ద్వారా లోన్ తీసుకున్న గొండ్రియా ల గ్రామ లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఎంత ఆదాయం వస్తుందని అడగగా 92000 లోన్ తీసుకొని రెండు గేదెలు తీసుకొని ప్రతి నెల 9000 రూపాయలు ఆదాయం వస్తుందని రేణుక తెలిపారు.ప్రభుత్వ విద్యార్థులకి యూనిఫారం లు కుట్టినందుకు 1,78,000 రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు.తదుపరి మహిళలకి ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన కల్పించాలని అలాగే ఎ వ్యాపారం ద్వారా ఎంత ఆదాయం వస్తుందో మహిళలకి తెలియజేయాలనీ అలాగే వ్యాపార శిక్షణ ఇవ్వాలని తెలిపారు.కోదాడ నియోజకవర్గం లో 5050 సంఘాలలో 51900 మంది సభ్యులు ఉన్నారని అలాగే మిగిలిన మహిళలు తప్పకుండా ఎస్ హెచ్ జి లో చేరాలని సూచించారు.ప్రభుత్వం మీ ఆలోచనలకి అనుగుణంగా వ్యాపారం చేసేందుకు ప్రభుత్వం పెట్టుబడికి ఆర్థిక సహాయం అందిస్తుందని ప్రతి మహిళ 20,000 రూపాయలు నెలకి సంపాదించి మహిళా సాధికారత సాధించాలని ఆకాక్షించారు.తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ కొత్తగా ఎంపిక అయినా మహిళా సంఘ అధ్యక్షులకి, ఉపాధ్యక్షులకి శుభాకాంక్షలు తెలుపుతూ గతంలో కొన్ని తప్పులు జరిగాయని మరలా వాటిని పునరావృతం కాకుండా చూసుకోవాలని కొత్త అధ్యక్షులకి సూచించారు. ప్రభుత్వం మహిళా సంఘాలకి పెట్టుబడి సహాయం అందిస్తుందని మీరు మంచి ఆలోచనతో ఎ వ్యాపారం చేస్తే అధిక లాభాలు వస్తాయో ఎంపిక చేసుకొని వస్తే మీకు పెట్టుబడి సహాయం అందజేస్తామని తెలిపారు. ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు కి 64 లక్షల సహాయం అందిస్తామని దీని ద్వారా గ్రామాల నుండి ప్లాస్టిక్ సేకరించి కేటగిరిలావారీగా విభజించి రి సైకిలింగ్ చేసి వ్యాపారస్తులకి అమ్మాలని సూచించారు. గతంలో పెద్ద పెద్ద వారు పెట్రోల్ బంక్ లు నడిపారని త్వరలో మా మహిళచే 1.20 కోట్ల రూపాయలతో పెట్రోల్ బంక్ , 15 లక్షలచే ధాన్యం భద్రపర్చుటకి గోదాం లు నిర్మాణం, సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు కి పెట్టుబడి సహాయం అందజేస్తామని తెలిపారు.సమాజంలో స్థిరమైన మార్పు మహిళల ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రతి నెల సంఘం సభ్యులు మీటింగ్ లు నిర్వహించాలని, అలాగే మండల సమాఖ్య మీటింగ్ లకి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారులు హాజరు అయి తమ సమస్యలు తెలియజేయాలనీ సూచించారు.రూపాయి సంపాదించాలంటే ఎంత కష్టమో రూపాయి సేవ్ చేయాలన్నా అంటే కష్టం అని తెలిపారు. గతంలో బ్యాంకు రుణాలు తీసుకొని పిల్లల ఫిజ్ లు, ఇంట్లో అవసరాలు, అప్పులు తీర్చారు అని ఇప్పటి నుండి అలా చేయరాదు అని మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఎంబ్రయిడరి మగ్గం వర్క్, టైలరింగ్,పచ్చళ్ళ తయారీ లాంటి వ్యాపారం ఎంచుకొని భయపడకుండా, ధైర్యంగా ఉండి, నమ్మకం తో వ్యాపారం చేసి లాభాల బాట పట్టాలని సూచించారు.సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం తో 10,700 మంది నూతనంగా అడ్మిషన్ తీసుకున్నారని టీచర్లతో పాటు తల్లిదండ్రులు కుడా శ్రద్ద పెట్టాలని తెలిపారు.మహిళలకి ఐరన్ లోపం తో బలహీనంగా ఉంటున్నారని బలంగా ఉంటేనే కుటుంబం బలంగా ఉంటుంది కాబట్టి మంచి పోషకాహారం తీసుకోవాలని అంగన్వాడీ ల ద్వార అందిస్తున్నామని సూచించారు.వచ్చే సంవత్సరం నాటికి ప్రతి మహిళా వ్యాపారస్తులుగా మారాలని సూచించారు.తదుపరి కోదాడ నియోజకవర్గం లోని బ్యాంకు లింకేజి ద్వారా 232 మహిళా సంఘాలకి 32.06 కోట్లు,3862 మహిళా స్వయం సంఘాలకి బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీ కింద 12,99,07,000 చెక్ ని సభలకి అందజేశారు.ఈ సమావేశంలో ది ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ,ఇందిరా మహిళా శక్తి డైరెక్టర్ సునీత,ఎ పి డి సురేష్, ఎ పి యమ్ లు,మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోరింటాకు పండుగ




**గరిడేపల్లి,జూలై 18(ప్రజా జ్యోతి):** ఆషాఢ మాసం సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలోని శ్రీ గుండాలమ్మ తల్లి దేవాలయంలో మహిళలు అందరూ కలిసి గోరింటాకు ఉత్సవాలను నిర్వహించారు. ఉదయం నుండి మహిళలు పిల్లలు ఉత్సాహంగా చేతులకు గోరింటాకు అలంకరణ చేసుకుంటూ రోజంతా గడిపారు. మధ్యాహ్నం వంటలు వండుకుని సహపంక్తి భోజనాలు చేశారు. గోరింటాకు అనేది మహిళల అలంకారంలో ఒక ముఖ్యమైన భాగం దీని ఎక్కువగా పెళ్లిళ్లు లేదా పండుగల సందర్భంగా పెట్టుకుంటారు.అతి ముఖ్యంగా ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఒక సంప్రదాయం.ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ మాత్రమే కాదు దీని వెనుక అనేక ఆధ్యాత్మిక, శాస్త్రీయ కారణాలు ఉన్నాయని, సాధారణంగా ఈ సీజన్‌లో దగ్గు,జ్వరం,జలుబు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.గోరింటాకు పెట్టుకోవడం ఒక అలంకారం మాత్రమే కాదు ఇది ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది.గోరింటాకులో శరీరాని చల్లబరిచే గుణాలు అధికంగా ఉంటాయి.దీని పెట్టుకోవడం వల్ల శరీరంలో ఉండే వేడి తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. గోరింటాకు ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది.ఆరోగ్య నిపుణుల ప్రకారం మహిళలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల రక్త ప్రసరణ మెరుగుతుందని చెబుతున్నారు.గోరింటాకులో బోలెడు ఔషధ గుణాలు దాగి ఉన్నాయి.ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే చర్మ సమస్యలను తగ్గించడంలో, ఫంగల్ ఇన్ఫెక్షన్‌లను తొలగించడంలో సహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

**ఇన్ ఫ్లో 1,41,513**

**నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్ళు**

**ఇన్ ఫ్లో :67133**



**నాగార్జునసాగర్ జులై 18 (ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంది ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుంచి కొనసాగుతున్న వరద నీరు శుక్రవారం సాయంత్రానికి ప్రాజెక్టు నీటిమట్టం:563, 10అడుగులకు చేరుకుంది, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం,590 అడుగులు,ఇన్ ఫ్లో :67133,క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,అవుట్ ఫ్లో:1800 క్యూసెక్కులు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం: 312.0450 టిఎంసీ లు... ప్రస్తుత నీటి సామర్థ్యం:239.6552 టిఎంసి లుగా ఉంది, ప్రస్తుతం, శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు కొనసాగుతుంది శు క్రవారం సాయంత్రానికి ప్రాజెక్టు నీటిమట్టం,881,20 అడుగులుగా ఉంది, పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.8070, ప్రస్తుత నీటి స్థాయి సామర్థ్యం 194.7599, ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్ ఫ్లో 1,41,513 కొనసాగుతుంది

# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చండూరు జులై 18(ప్రజా జ్యోతి)**దతెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సూర్యాపేట ప్రస్తుత ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం చండూరు బిఆర్ఎస్ మండల , పట్టణ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని స్థానిక చౌరస్తాలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నల్గొండ జిల్లా అభివృద్ధి కీలక పాత్ర వహించిన జగదీశ్వర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల, పట్టణ, అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, కొత్త పాటి సతీష్, అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, యువజన అధ్యక్షులు ఉజ్జినీ అనిల్ రావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న గౌడ్ జిల్లా నాయకులు యత్తపు మధుసూదన్ రావు, తేలుకుంట చంద్రశేఖర్, జానయ్య, బోడ శ్రీకాంత్, మాధగోని వెంకటేశం నరేష్



చొప్పరి దశరథ వీరమల్ల స్వామి ఇరిగి రామన్న శ్రీను సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్‌లో రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై సమీక్ష

**నల్గొండ (నాగార్జున సాగర్): జులై 18(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ లో రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై పై సమీక్ష నిర్వహించారు. ముందుగా అధికారులు అన్ని అధికారులు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఆయా పవర్ ప్రాజెక్టుల వారిగా ప్రస్తుత పరిస్థితిని వివరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి అధికారులకు వివిధ అంశాలపై దిశ నిర్దేశం చేస్తూ..... అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ లలోని అన్ని యూనిట్లు వినియోగంలో తీసుకురావాలన్నారు.



నిర్దేశించిన సమయం ప్రకారం వాటిని పూర్తి చేయాలన్నారు. పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని, అన్ని ప్రాజెక్టుల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, ఇందుకొక క్యాలెండర్ ను రూపొందించాలని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో దాని ప్రకారం ప్రతి వారం సమీక్షించాలని, ముందు నుండే సమీక్షలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సంవత్సరం పవర్ కు డిమాండ్ పెరుగుతున్నదని, సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల పవర్ డిమాండ్ పెరిగిందని, పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతపై సిబ్బందికి అప్డేట్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని, దీనిపై అధ్యయనం చేసి పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అప్డేట్ అయ్యేలా చూడాలన్నారు. ఇందుకు పీరియాడికల్ సమీక్షలు నిర్వహించాలని, రాష్ట్రంలో ఉన్న జెన్కో సిబ్బంది సీఎండి మొదలుకొని కిందిస్థాయి వరకు కొత్త టెక్నాలజీ పై మూడు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రెన్యూవబుల్ ఎనర్జీ పై దృష్టి సారించాలని, ప్రపంచవ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీకి వెళ్తున్న దృష్ట్యా దీనిపై దృష్టి సారించాలన్నారు. గడచిన సంవత్సరం కాలంలో జెన్కో సిబ్బంది ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్ డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ ను అందించగలిగామని, ఇందుకుగాను ఆయన శాఖలోని అధికారులు, సిబ్బందిని అభినందించారు. విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిదీ విద్యుత్ పైన ఆధారపడి ఉన్నదని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి విద్యుత్ పైన ఆధారపడిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ ఆయా ప్రాజెక్టులపై వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, దేవరకొండ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, నారాయణ అమిత్, హైడల్ డైరెక్టర్ పి. బాలరాజు, సిఇ నారాయణ, ఎస్ఈ లు వెంకటరమణ, ఓ అండ్ ఎం డి ఎస్ ఈ రఘురాం, సివిల్ ఎస్ ఈ డి .రామకృష్ణారెడ్డి, సి ఈ మంగేష్ కుమార్, ఈ ఉపేందర్ తదితరులు హాజరయ్యారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ టౌన్, జూలై 18 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అనీ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు పెద్ద ఆసరా సీఎం సహాయ నిధి అన్నారు. ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. 260 మంది లబ్ధిదారులకు రూ. 85,34,500 ల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం లో స్థానిక అధికారులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి బాల్రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు, తుమాటి నాగిరెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మండల ఎంపీడీవో గా.. ఎండి ఇషాక్ హుస్సేన్..



**కోదాడ టౌన్,జూలై 18 (ప్రజా జ్యోతి):** కోదాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎండి ఇషాక్ హుస్సేన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గత లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో భాగంగా జిల్లాలోని మేళ్లచెరువు నుంచి నాగర్ కర్నూల్ జిల్లా చోర్ కొండ వెళ్ళారు. తాజాగా ప్రభుత్వం చేస్తున్న బదిలీల్లో భాగంగా తిరిగి సూర్యాపేట జిల్లా కు కేటాయించడం జరిగింది. కాగా జిల్లా కలెక్టర్ ఇషాక్ హుస్సేన్ ను కోదాడ ఎంపీడీఓ గా నియమించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గా బాధ్యత లు స్వీకరించిన ఇషాక్ హుస్సేన్ మాట్లాడుతూ మండల అభివృద్ధి కి అన్ని విధాల కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ఆయనకు మండల పార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.
ఫొటో రైటప్: బాధ్యత స్వీకరిస్తున్న ఇషాక్ హుస్సేన్

## కోణం సత్యమును పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్

నార్కట్ పల్లి,



**జూలై 18( ప్రజా జ్యోతి ):** శుక్రవారం నార్కట్ పల్లి మండలం అక్కినపల్లి గ్రామానికి చెందిన కోణం సత్యం రోడ్డు యాక్సిడెంట్ చెయ్యి విరిగిపోవడంతో శత్ర చికిత్స చేయించుకున్న వారిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కినపల్లి సత్యం, చిర్రబోయిన నాగరాజు, నడిగోడు గణేష్, ఇటుకల రవి, నరేష్, సతీష్, గిరి యూసుఫ్ పాల్గొన్నారు.